# దేవుని కుమారుడు

## A Son of God

**పాఠ్యోద్దేశము:** దేవుని కుమారుల యొక్క అభివృద్ధికి పరిశుద్ధాత్మ సంబంధమును చూపించుట.

**లేఖనము :** రోమా 8:14-17.

### ఉపోద్ఘాతము

*దీనిని బట్టి దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేటపడును. నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతి వాడును దేవుని సంబంధులు కారు. 1 యోహాను 3:10*

"క్రీస్తునందు" మనమెప్పుడైతే దేవుని కుమారులుగా మారియుంటిమో అది ఎంతో మహిమకరమైన సంధర్భమైయున్నది. మన జీవితముల యొక్క సద్గుణము చేత మనము దేవుని కుమారులమైయున్నామనునది మన తోటి క్రైస్తవులకు ప్రత్యేకతగా మారినపుడు అది మరింత మహిమకరమైనదిగానుండును. జీవ నియమమును పాటించుటకు మనకు పరిశుద్ధాత్ముడు ఎలా సహాయము చేయునో మరియు బైబిలు నుండి ఈ నియమములు మన హృదయములు, మనస్సులలోకి ఎలా మారునో మన గత పాఠము నుండి మనము నేర్చుకున్నాము. ఇది దేవుని క్రొత్త నిబంధన యొక్క ఉద్దేశము (హెబ్రీ. 8:10-12). క్రొత్తనిబంధనను అంగీకరించుటవలన కలుగు ఫలితము అనునది మనము దేవుని నీతిని సాధకము చేసి మన సహోదరుని ప్రేమించటమైయున్నది (రోమా 12:9; 13:8).

దేవుని ఆజ్ఞలను పాటిస్తు తన సహోదరుని ప్రేమించు దేవుని కుమారునిగా ఉన్న వ్యక్తి గురించి చెప్పుటకు అపొస్తలుడైన పౌలు పలు ఆసక్తికరమైన విషయములు కలిగియున్నాడు. దేవుని ఆజ్ఞలను పాటించుట వలన కలుగు ఫలితము దేవుని నీతిని సాధకము చేయుటమైయున్నది. మన జీవితములలో ఈ విషయములను పూర్తి చేయు మనయందు దేవుడు మరియు క్రీస్తు ఉండునని అతడు ప్రకటించియుండెను. మనలో ఉన్న పరిశుద్ధాత్మ సహవాసమును బట్టి దేవుడు మరియు క్రీస్తు యొక్క సన్నిధిని మనమెరుగుదుము.

*ఆయన ఆజ్ఞ యేదనగా ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నామమును నమ్ముకొని ఆయన మనకు ఆజ్ఞనిచ్చిన ప్రకారము ఒకనినొకడు ప్రేమింపవలెననుదియే. ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును ఆయన వానియందు నిలిచి యుండును. ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మమూలముగా తెలిసికొనుచున్నాము. 1 యోహాను 3:23,24*

*ఏ మానవుడు దేవుని ఎప్పుడును చూచి యుండలేదు. మనమొకని నొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలిచియుండును. ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును. దీనివలన మనము ఆయనయందు నిలిచియున్నామనియు తెలిసికొనుచున్నాము. ఏలయనగా ఆయన మనకు తన ఆత్మలో పాలు దయచేసి యున్నాడు 1 యోహాను 4:12,13.*

మన హృదయముల మీద మరియు మన మనస్సుల మీద దేవుడు తన నియమములను వ్రాయుచున్నాడని మనము ఎలా తెలుసుకొనగలము? ఇప్పటికి ఈ నియమములు దేవుని స్వభావముగా ఉండగా మరియు ఆయన స్వభావము ప్రేమయైయున్నది. మన సహోదరులను ప్రేమించుటకు మనమెప్పుడు శక్తి మంతుల గుదుమో మనము తెలుసుకొనగలము. కొంత శక్తి చేత మనం కదల్చ బడటానికి వేచియుండాల్సిన అవసరత లేదు.

*మన యెడల దేవునికున్న ప్రేమను మనమెరిగినవారమై దాని నమ్ముకొనియున్నాము. దేవుడు ప్రేమా స్వరూపియైయున్నాడు. దేవుడు వానియందు నిలిచియున్నాడు. తీర్పు దినమందు మనము ధైర్యము కలుగునట్లు దీనివలన ప్రేమ మనలో పరిపూర్ణము చేయబడియున్నది. ఏలయనగా ఆయన ఎట్టివాడై యున్నాడో మనము కూడ ఈ లోకములో అట్టివారమైయున్నాము. 1 యోహాను 4:16,17*

### పాఠము

ఎఫెసీ నందున్న పరిశుద్ధులకు పౌలు వ్రాసిన తన పత్రికలో అతడు ప్రార్థించిన ప్రార్థనకు దేవుడు ఎలా జవాబునిచ్చెనో అనునదే ఈ పాఠములో మన ఆసక్తియైయున్నది.

*మీరు అంతరంగ పురుషునియందు శక్తి కలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడు నట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను తన మహిమైశ్వర్యముచొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపడి స్థిరపడి సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించు కొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసి కొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను. ఎఫెసీ. 3:15-19.*

మనమెప్పుడైతే మన శారీరక స్వార్థపూరితమైన క్రియలను చంపుదుమో అప్పుడు ఇతరుల పట్ల శ్రద్ధ కలిగి వారి పట్ల ప్రేమను చూపించుటకై మన సమయమును మరియు శక్తిని ఇచ్చెదము. వాక్యములో వ్రాయబడిన రీతిగా ఈ కార్యక్రమములో పరిశుద్ధాత్ముడు మనలను నడిపించును (రోమా 5:3-5; ఎఫెసీ. 4:20-24; కొలొస్స. 3:5). మన సహోదరులు మనలను దేవుని కుమారులవలే గుర్తించుట ప్రారంభించును (మత్తయి 5:9). మనము నిజముగా దేవుని కుమారులమైయున్నామని మన ఆత్మలతో సాక్ష్యమును పరిశుద్ధాత్ముడు కూడా మోయును (16వ). మనము పనిచేయగలుగు సాధారణ పాత్రగా ఇది ఉండియున్నది. ఎందుకంటే దేవుడు మనలను మొదటి స్థానములో ఉంచుటకు ఇదే కారణమైయున్నది. మరికొన్ని మాటలలో మనల్ని మనము కనుగొందుము. మనము దేవుని కుమారులమైయున్నామని మన ఆత్మలతో పరిశుద్ధాత్ముడు సాక్ష్యమును మోయును. ఇది మన గుర్తింపును స్థాపించును.

కౌమారపు దశలో ఉండి వారేమైయున్నారో అనుదానిని స్థాపించుటకు మరియు అంగీకరించుటకు విఫలమయిన వారు ఒక పరిపక్వత కలిగిన వ్యక్తిగా వారి జీవితము లోనికి వదిలివెళుతున్న సమస్యలను కలిగియున్నారు. గుర్తింపు అనునది క్రైస్తవులు అంతరంగ పురుషుని బలపరచు పరిశుద్ధాత్మ యొక్క ఒక మార్గమైయున్నది. లోకములో "ఆదామునందు" మనకు ఎవరు ఉండియుండక పోవచ్చు. కాని మనమిప్పుడు క్రీస్తునందు ఒక గుర్తింపు కలిగియున్నాము. మనము దేవుని కుమారులముగా మాత్రమే పిలువబడలేదు. మన తండ్రి ప్రేమించుచున్నట్లుగా మనము ప్రేమించుచున్నందున మనము కుమారులముగా గుర్తింపబడియున్నాము.

మన ప్రేమ ఎల్లప్పుడు తిరిగిరాకపోవచ్చు కాని ఇది మన ప్రేమ ఒరవడిని ఆపదు ఎందుకంటే మన జీవితము దేవుని చేత యోగ్యముగా ఎంచబడియున్నదని పరిశుద్ధాత్ముడు మనకు సాక్ష్యమిచ్చును. యేసుచేత మనతో పంచుకొనబడిన అన్ని ఆపదలలో మనము శ్రమపడవచ్చునన్న విషయము మనకు తెలుసు. ఈ లోకమంతయు మనకు వ్యతిరేకముగా మారినప్పటికి ఈ లోకములో మనము ఒంటరి వారము. కాము. పరిశుద్ధాత్మ నివాసము చేత దేవుడు మరియు క్రీస్తు మన జీవితమును పంచుకొనును (15-17వ). మన స్వంత స్థాయి కంటే హెచ్చయిన స్థాయిలో ఉన్న సహవాసము అనునది బలపరిచే మరొక వాస్తవమైయున్నది. "దుష్టసాంగత్యము మంచి నడవడిని చెరుపును" (1 కొరింథీ. 15:33).

*యేసు -ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును. అప్పుడు నాతండ్రి వానిని ప్రేమించును. మేము వాని యొద్దకు వచ్చి వాని యొద్ద నివాసము చేతుము. యోహాను 14:23.*

రాజ్యము యొక్క పౌరులతో అతి సన్నిహితముగా పరిశుద్ధాత్ముడు పనిచేయు సమయమిదే అని ఈ అంత్యదినములలో క్రీస్తునందు దేవుని రాజ్యమును ఉత్సాహమైనదిగా ఆసక్తికరమైనదిగా చేయు విషయమైయున్నది. సౌలు, దావీదు, మరియు సొలొమోను దేవుని రాజ్యమును పరిపాలించెను. కాని పరిశుద్ధాత్ముడు ఇప్పుడు క్రీస్తుతో రాజువలెనున్నట్లు ఆనాడు నిర్వాహకుని గాలేడు (2 కొరింథీ. 3:8).

గతములో యేసు మహిమపరచబడటానికి ముందు వారికంటే మరింత సన్నిహితముగా మనతో పరిశుద్ధాత్ముడు పనిచేయుటకు ఒక కారణమున్నది (యోహాను 7:37-39). అది యేసు రక్తముతో సముచ్ఛయముగా మన కొరకు పనిచేయు విశ్వాస న్యాయమును బట్టియే గతములో సమస్య ఉండగా, ఇప్పుడు మాత్రం మనకు తన నీతిని కనపరుచుటకు దేవుడు శక్తిమంతుడై యుండెననునదే కారణమైయున్నదని మీరు గుర్తించుదురు. 2వ భాగము 6వ పాఠమును చూడుము.

దేవుని యెదుట నీతిగా మరియు పరిశుద్ధముగా మనము తప్పక ఎలా చూడబడ వలెనను దానిని మనము అర్థము చేసుకొనునది మనతో తన స్వంత పరిశుద్ధాత్మ నివాసము చేయుటకు అనుమతించును. మన ద్వంద్వ స్వభావమును బట్టి క్రియా న్యాయము క్రింద ఒకవేళ మనము ఉన్నట్లయితే పరిశుద్ధాత్ముడు మనతో పని చేయుటకు శక్తిమంతుడు కానేరడు. పాపన్యాయమును సేవించుటకు మన శరీరమునకు ఇప్పటికి బలమైన అవకాశమున్నది (రోమా 15:15,16; గలతీ. 3:2,14). మన ప్రార్థనలలో దేవుని మనం చేసే విజ్ఞాపనలను పరిశుద్ధాత్మ ఎలా హెచ్చించునో చూద్దాము.

*అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయువలెనో మనకు తెలియదు. గాని, ఉచ్చరింప శక్యము కాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. మరియు హృదయ ములను పరిశోధించువాడు. ఆత్మ యొక్క మనస్సు ఏదో యెరుగును ఏలయనగా ఆయన దేవుని చిత్తప్రకారము పరిశుద్ధులకొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు. దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. రోమా 8:26-28*

దేవునితో మన సహవాసము మౌనమైనది కాదు, మన తండ్రితో మనము మాట్లాడునట్లు దేవునితో మనము మాట్లాడగలము మరియు ఆయన విషయములు జరుగుటకు కారణమగును. దేవుడు ఆయన చిత్తమునకు వెలుపల పనిచేయడు,కాని మన జీవితములలో ఆయన జోక్యము చేసుకొనగలడు (1 యోహాను 5:13-15). మనము ఎల్లప్పుడు దేవుని చిత్తమును గ్రహించము, మరియు దేవుడు మనల్ని ఎల్లప్పుడు అర్థము చేసుకొనడనునట్లుగా కనిపించును. మనకు తండ్రికి మధ్య పరిశుద్ధాత్ముడు ఇప్పుడు విజ్ఞాపనకర్తగా పనిచేయుచున్నాడు. పరిశుద్ధాత్మ మనలను అర్థము చేసుకొనును ఎందుకంటే ఆయన మనలో వసించుచున్నాడు. ఆయన దేవుడ్ని కూడా అర్థము చేసుకొనును మరియు దేవుని చేత పరిశుద్ధాత్ముడు అర్థము చేసుకొనబడును (1 కొరింథీ. 2:10-12). కాబట్టి, మనము ఈలోకములో ఉండగా మన తండ్రితో ఉన్న మన సహవాస సంబంధమును వృద్ధిచేయుటకు పరిశుద్ధాత్ముడు శక్తిమంతుడై యున్నాడు. మరియు ఇష్టపడుచున్నాడు.

ఈ లోకములో క్రీస్తునందు అను దృక్పథము యొక్క స్థాపన మారుమనస్సు నొందిన మనకు సేవచేయుటకై పరిశుద్ధాత్ముడు పనిచేయు దృక్పథమైయున్నది. ఒక వ్యక్తిగా పరిశుద్ధాత్మను మనము అంగీకరించినట్లయితే ప్రతిరోజు మన జీవితములలో దేవుడు మరియు క్రీస్తు యొక్క లాభమును మనము కలిగియుంటాము. బలమైన మంచి గుణముతో ఒక వ్యక్తి సన్నిధిలో ఉండుట యొక్క విలువను మనమెరుగుదుము. పరిశుద్ధాత్మ చేత దేవుడు మరియు క్రీస్తుతో మనము సహవాసమును కొనసాగించు వారమైతే మనము దేవుని కుమారులుగా ఎలా తెలియబడగలమో మనము గ్రహించగలము. "క్రీస్తునందు" ఉన్న మన సహోదరులకు మనము దేవుని కుమారులమై యున్నామని చెప్పనవసరత లేదు. ఆత్మఫలము వలన దానిని వారు చూడ గలగాలి.

*అయితే ఆత్మ ఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళత్వము, మంచితనము , విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము, ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు. గలతీ. 5:22,23.*

పరిశుద్ధాత్మ క్రైస్తవులను మరొక విధానములో బలపరుచును. మరియు ఇది మనము చనిపోయిన తరువాత క్రొత్త ఆత్మీయ శరీరమును దృఢపరచుటచేత బలపర్చును. మన తరువాత పాఠములో మరణమునకు భయపడకుండుట చేత ధైర్యము ఎలా వచ్చునో పరిశీలన చేద్దాము.

*మృతులలో నుండి యేసుని లేపినవాని ఆత్మ మీలో నివసించినయెడల మృతులలో నుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన మీశరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపచేయును. రోమా 8:11.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. అపొస్తలుడైన యోహాను ప్రకారము పిల్లల యొక్క రెండు వర్గములు ఏమిటి?
2. సంఘ సభ్యుల పట్ల మన వైఖరిలో క్రొత్త నిబంధనను అంగీకరించి దేవుని నీతిని సాధకము చేయుటవలన వచ్చు ఫలితము ఏమిట?
3. మనము దేవుని కుమారులు అనునది ప్రత్యేకతగా ఉండకమునుపు మనము ఎవరి చేత నడిపించబడవలెను?
4. క్రైస్తవులతో దేవుడు మరియు క్రీస్తు ఎలా నివాసము చేయును?
5. మన హృదయముల మీద, మనస్సుల మీద దేవుడు తన నియమములను వ్రాయుచున్నాడని మనము ఎలా తెలుసుకోగలము?
6. మనం శారీరక క్రియలను చంపుచుండగా మరింత బాగా ప్రదర్శించబడు సేవ ఏమిటి?
7. మనము సేవించుగలుగు స్థితియందు దేవుని కుమారుడు అనునది సాధారణ స్థాయిగా ఎందుకు ఉండవలెను?
8. గతము కంటే ఇప్పుడు దేవుని రాజ్యమును క్రీస్తుతో రాజువలె మరింత ఉత్సాహముగా చేయునది ఏమిటి?
9. మనలో వసించుటకు పరిశుద్ధాత్ముడ్ని అనుమతించుటకు మనకు కావలసిన కృపలు ఏమిటి?
10. దేవునికి మనము చేయు ప్రార్థనలలో పరిశుద్ధాత్ముడు ఎలా సహాయపడును?
11. మనలో వసించుటకు ఒక వ్యక్తిగా పరిశుద్ధాత్మను అంగీకరించుట వలన కలుగు ఫలితము ఏమిటి?